తండ్రి – యంతటా గాపై యున్నాఁడు – నీ సురక్షణ జేయు వారు – నినుఁ జుట్టి యున్నా రెల్లప్పుడు = [1]శేషరహితానంద [2]మల్లదె. చేరువగుచున్నది చూడుము ॥ఎందుకే॥

– పురుషోత్తము చౌదరి

## 395 ప్రభుని హత్తుకొనుట

రా – జంఝూటి తా–అట

మనమిా మనుమిా మనస – నీ వనుదినము యేసుని సరస = ఘన ధనముల నీవు రోసి – దేవ – తనయుని కృపఁ దల పోసి ॥మనమిా॥

1. మంకు తనములను విడిచి – నీ – భ – యంకర వేదనకు వెరచి = యింక వడి యేసు కడ కేగి – పాద – పంకజముల యొద్ద దాఁగి ॥మనమిా॥
2. ప్రాకటముగ నొప్పు నట్టి – దైవ వాక్యంబు మనమునఁ బెట్టి = శ్రీ కర నాధుని నమ్మి – ధాత్రి – నీ కలుషమ్ములును జమ్మి ॥మనుమిా॥
3. సృష్టి ప్రభువు నీకు లేఁడ – యతని – యిష్ట – గుణగణమ్ములు బాడ = ఇష్టము తోడను వేఁడి – నీదు – దుష్ట గుణమ్ముల వీడి ॥మనుమిా॥
4. చెంతఁ జేర వల దన్నాఁడ – కదు – వింతెన జనకుఁడు గాఁడా = చింతలు నీకిఁక నేల – బహు – సంతోషమున యేసు పాల ॥మనుమిా॥
5. బిరబిర వరగురు దరికి – నీ వరుగుము దురితముఁ బెరికి = సురిచిరమగు యేసు కరుణ – నీకు – మరణపు తరి నగు నాదరణ ॥మనుమిా॥
6. నిరతమ్ము నాతనిమిాఁద – నీదు – దురితముల నునుపరాద = త్వరితమ్ముగ నెమ్మిఁ జూపి – దుష్ట – చరితమ్మును వెళ్లబాపి ॥మనుమిా॥
7. అమలాప్తుఁడు నిను డాయు – నీదు – శ్రమ లన్నియు వెడలఁ జేయు = విమలాత్మను దయచేయ – నీతి – కమలాప్తుని మది కీయ ॥మనుమిా॥
8. అంచితముగ నుతి సేయు – నిన్ ర – క్షించిన కృపా సంస్థాయు = నెంచుచు నాతని విభునిగఁ – గీ – ర్తించుచుఁ బరమ గురునిగ ॥మనుమిా॥

– సి. జేమ్సు

[1]సంపూర్ణమైన [2]అదిగో



## 396 మన రాజగు క్రీస్తు

రా – శంకరాభరణము తా–ఏక

దేవ దాసపాలక రాజా రావే – జీవముల ప్రదాతవై ప్రకాశ మొందఁగా – దేవా దేవా దీన పోషకా ॥దేవ॥

1. లోకబాధ యిరుకు శోధన నుండి – స్వీకరించినావు త్రైకదేవుఁడా స్తోత్రం స్తోత్రం స్తోత్ర మర్పణ ॥దేవ॥
2. దిక్కు లేని పాపికొరకు నీ దేహం – మిక్కుటంపు బాధ కొప్పితివి యక్కటా – జయం జయం జయము నొందఁగా ॥దేవ॥
3. కఠిను లంత కుటిలముజేసి నిన్నుఁ – గట్టి కొట్టి నెట్టి నీకుఁ గొయ్య నెత్తిరా – యిదే నా యెడఁ బ్రేమఁ జూపితి ॥దేవ॥
4. ఇంత యోర్పు యింత శాంతమా నాకై – పంతముతోఁ బాపికొరకుఁ బ్రాణ మియ్యఁగా – పాపిన్ నీదగు దాపుఁ జేర్చవే ॥దేవ॥
5. కలువరి గిరి వరంబున నాకై–తులువను నా కొరకు నిలను సిల్వమోయఁగా – హలెలూయా హలెలూయ హలెలూయ ఆమేన్ ॥దేవ॥

## 397 దేవుఁడు తన పరిశుద్ధులను ఎన్నడు నెడబాయఁడు

రా – శంకరాభరణము (చాయ : మన మొదటి తల్లిదండ్రుల్) తా–త్రిపుట

ఎన్నడు నెడఁబాయ – నే కొలఁది విడనాఁడ – ననిన తండ్రి – నిరత – మన్ని బాధలయందు – నన్ని దుఃఖములందు – నన్నుఁ బ్రోచు ॥ఎన్నడు॥

1. పాపుల రక్షింపఁ – బ్రాణమిచ్చిన యేసు – బ్రతికి యుండు – తన – ప్రాపు గోరినవారి – భారము తా మోసి – ప్రాపయి యుండు ॥ఎన్నడు॥
2. ఎల్ల కాలంబుల – నేకరీతిగ నుండు – యేసునాధుఁ – డాతఁ – డెల్ల విశ్వాసుల – నెల్ల – వేళలఁ దలఁచి – యేలుచుండు ॥ఎన్నడు॥
3. తనవారి యక్కఱలు – తానెఱిగి యున్నాఁడు – తప్పకుండ – నాతఁ డెనలేని దయఁబూని – వినువారి మనవులు – వేడ్కమిాఱ ॥ఎన్నడు॥

– పులిపాక జగన్నాధము